www.prajasakti.com

ప్రజాశక్తి

శనివారం 22 జులై 2023 | 5 | డాక్టర్ బిఆర్.అంబేద్కర్ కోనసీమ

నేడు అరబిందో ఫార్మా ఉద్యోగ మేళా

ప్రజాశక్తి-మండపేట

మండపేట ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అరబిందో ఫార్మా సంస్థ శనివారం ఉద్యోగ మేళా నిర్వహిస్తున్నట్లు కళాశాల ప్రిన్సిపల్ టికెవి.శ్రీనివాసరావు తెలిపారు. ఐటిఐ చదివిన విద్యార్థులతో పాటు ఇంటర్మీడియట్ కెమిస్ట్రీలో ఉత్తీర్ణత పొంది ఏదైనా డిగ్రీ పాస్ లేదా ఫెయిల్ అయిన వారు ఉద్యోగ మేళాకు హాజరుకావచ్చన్నారు. అర్హత కలిగిన నిరుద్యోగులు ఈ సదవకాశాన్ని వినియోగించుకొని అరబిందో ఫార్మా అందిస్తున్న ఉత్తమ ఉపాధి అవకాశాలను అందిపుచ్చుకోవాలన్నారు. మరింత సమాచారం కోసం 7981414513, 942012265, 789321798 నెంబర్లలో సంప్రదించాలన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ ఎ.ఆనందరావు, త్రినాథ్, కెఎస్ఆర్.కిరణ్ కుమార్, నెహ్రూ నాయక్, వెంకన్న, గోపాలకృష్ణ, శ్రీకాంత్, మధుకుమార్, బాబూరావు, రామకృష్ణ, దిలీప్ అభినయ్, రాంబాబు, వీర్రాజు, చంటి, శాంతకుమారి పాల్గొన్నారు.

ఉధృతంగా గోదావరి ప్రవాహం

కోనసీమ, తూర్పు గోదావరి జిల్లాల్లో డేంజర్ బెల్స్

ధవళేశ్వరం వద్ద గోదావరి ఉధృతి

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం ప్రతినిధి, యంత్రాంగం

ఛత్తీస్‌గఢ్, ఒడిశా, మహారాష్ట్రలో కురుస్తున్న వర్షాల ప్రభావంతో గోదావరి ఉధృతంగా ప్రవహిస్తోంది. రాజమహేంద్రవరంలోని ధవళేశ్వరం వద్ద గంట గంటకూ వరద ఉధృతి పెరుగుతోంది. భద్రాచలం వద్ద శుక్రవారం 6 గంటలకు 42.70 అడుగుల నీటిమట్టం నమోదయ్యింది. అక్కడ 24 గంటల క్రితం 43 అడుగులకు మించి నీటిమట్టం చేరడంతో మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేసిన విషయం విదితమే. దిగువకు 10.05 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. ఎగువ ప్రాజెక్టులైన ఏటూరు నాగారం, దుమ్ముగూడెం, కాళేశ్వరం ప్రాజెక్టుల నుంచి వరద ఉధృతి క్రమ క్రమంగా తగ్గుతోంది. ఈ నేపథ్యంలో అల్లూరి సీతారామరాజు జిల్లాల్లోని నదీ పరివాహక ప్రాంత ప్రజలు కాస్తంత ఊరట లభించింది. ఎగువ నుంచి భారీగా ఇన్‌ఫ్లో రావడంతో ధవళేశ్వరంలోని సర్ ఆర్థర్ కాటన్ బ్యారేజీ వరద నీరు పోటెత్తుతోంది. మధ్యాహ్నం 11.30 గంటలకు 11.30 అడుగుల నీటిమట్టం నమోదైంది. 1గంటకు 11.40 అడుగులు, 2 గంటలకు 11.50 అడుగులు, సాయంత్రం 4 గంటలకు 11.60 అడుగులు 7గంటలకు 11.70 అడుగల నీటిమట్టం నమోదైంది. బ్యారేజీలోని 175 గేట్ల ద్వారా 9.73లక్షల క్యూసెక్కుల నీటిని ఎగువ నుంచి వస్తున్నందున వరద నీటిని అంచనా వేసుకుని దిగువకు విడుదల చేస్తున్నారు. కాటన్ బ్యారేజీ వద్దకు భారీగా వరద నీరు చేరుతుందని అధికారులు అంచనా వేసి బ్యారేజీ హెడ్ వర్క్స్ ఇఇ మొదటి ప్రమాద హెచ్చరిక కొద్దిసేపట్లో జారీ చేయనున్నట్లు సమాచారం. భద్రాచలం నుంచి పోలవరం ప్రాజెక్టుకు భారీగా నీరు చేరుతోంది. అప్పర్ స్పిల్ వే వద్ద 28.000 మీటర్లు నమోదు కాగా, దిగువ స్పిల్‌వే వద్ద 24.400 మీటర్లు నీటిమట్టం నమోదైంది. అక్కడి నుంచి 48 గేట్ల ద్వారా దిగువకు 9.30 లక్షల క్యూసెక్కుల నీరు దిగువకు విడుదలవుతోంది. పోలవరం ప్రాజెక్టు, ధవళేశ్వరంలోని కాటన్ బ్యారేజీ వద్ద రాజమహేంద్రవరంలోని పాత బ్రిడ్జి వద్ద 14.23 మీటర్ల నీటిమట్టం నమోదైంది. ఈ నేపథ్యంలో కాటన్ బ్యారేజీ నుంచి మిగులు జలాలు సముద్రంలోకి విడుదల చేయడంతో పాటు తూర్పు, పశ్చిమ, మధ్య డెల్టా కాలువలకు 11000 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. ధవళేశ్వరం బ్యారేజీ ఎగువున ఉన్న సీతానగరం మండలంలోని ములకల్లంక గ్రామం వద్ద నీటి మట్టం క్రమ క్రమంగా పెరుగుతోంది. కొవ్వూరులోని లంక గ్రామాల్లో ప్రమాద ఘంటికలు మోగుతున్నాయి. బ్యారేజీ నుంచి 10 లక్షలకుపైగా క్యూసెక్కుల నీరు విడుదల చేయడంతో అయినవిల్లి మండలం ముక్తేశ్వరం, మామిడికుదురు మండలం అప్పనపల్లి, పి.గన్నవరం మండలం చాకలిపాలెం కాజ్‌వేల వద్ద డేంజర్ బెల్స్ మోగుతున్నాయి. కాజ్‌వేలపై నీరు చేరే అవకాశాలు కన్పిస్తున్నాయి. ఫలితంగా ప్రజల రాకపోకలకు ఇబ్బందులు తప్పవని తెలుస్తోంది. పోలీసు,రెవెన్యూ శాఖ అధికారులు జలవనరుల శాఖ అధికారులు సమన్వయం చేసుకుని ప్రజలను అప్రమత్తం చేస్తున్నారు. **అయినవిల్లి** మండలంలోని అయినవిల్లిలంక గొగరు పాయి వంతెన వద్ద వరద ఉధృతిని, లంక గ్రామాల్లోని వరద ముంపు ప్రాంతాలను ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఆర్‌డిఒ ముక్కంటి, తహశీల్దారు నాగలక్ష్మమ్మ ఎంపిడిఒ వెంకటాచార్యులు పరిశీలించారు. వరద పరిస్థితులపై సిబ్బందితో సమీక్షించారు.

రామచంద్రపురం ధవళేశ్వరం వద్ద వరద నీరు కిందకి విడుదల చేయడంతో కోటిపల్లి వద్ద గోదావరి నీటిమట్టం పెరిగింది. ఇప్పటికే ఇక్కడ స్నాన ఘట్టాలు వరద ముంపులో చిక్కుకున్నాయి. గురువారం నుండి కోటిపల్లి ముక్తేశ్వరం రేవులో ప్రయాణాలను పూర్తిగా నిలిపివేశారు. శుక్రవారం గోదావరి పరివాహక ప్రాంతాల్లో బలహీనంగా ఉన్న ఏటిగట్లను ఇంజినీర్లు పరిశీలించారు. గంగవరం మండలం సుందరపల్లి వద్ద ఏటిగట్లు బలహీనంగా ఉన్న ప్రాంతంలో ఇసుక, సర్వే కర్రలు వేశారు. కె.గంగవరం తహశీల్దార్ వైద్యనాథ్ శర్మ సర్పంచ్ బేబీ సత్తిబాబు వరద పరిస్థితిని సమీక్షించారు. **మామిడికుదురు** అంబేద్కర్ కోనసీమ జిల్లాలో వరద కంటిమీద కునుకు లేకుండా చేస్తోంది. వరద నీరు మరింత పెరిగితే శనివారం నుంచి వాహనాల రాకపోకలు నిలిచిపోయే అవకాశం ఉంది. దీంతో ఆయా లంక గ్రామాలకు ప్రైవేటు పాఠశాలల తిప్పే బస్సులు నిలిచిపోతాయి. లంక గ్రామాలలో వరదనీటి నుంచి రహదారికి విముక్తి కలిగే వరకు చదువులు నిలిచిపోతాయి. నది వరద ముంపు నీటిలో పోటెత్తడంతో పాశర్లపూడి నుంచి లంక గ్రామాలైన పెదపట్నంలంక, బి.దొడ్డవరం, అప్పనపల్లి వెళ్లే రహదారిలో పాటు రేవులో వరద నీరు చేరింది. తహశీల్దారు రియాజ్ హుస్సేన్ లంక గ్రామాలను పరిశీలించారు. పి.గన్నవరం మండలంలో కనకాయలంక నీట మునిగింది. గంటి పెదపూడిలంక, ఉడుముడిలంక, అరిగెల వారిలంక, బూరుగులంక వాసులు పడవలపై రాకపోకలు సాగిస్తున్నారు. **కపిలేశ్వరపురం** మండలంలోని లంక గ్రామాలైన కేదార్లంక, వీధివారిలంక, నారాయణలంకలలో తహశీల్దార్ కె.సూర్యారావు, ఎంపిడిఒ ఎం.రామకృష్ణారెడ్డి పరిశీలించారు. **తాళ్లపూడి** గోదావరి నదికి ఎగువ నుండి భారీగా వరద నీరు వస్తుండడంతో తూర్పు గోదావరి జిల్లా తాళ్లపూడిలో భారీగా వరద నీరు మునిగింది. గోదావరి నదికి స్నానాల కోసం, చేపల వేట కోసం వెళ్లవద్దని తహశీల్దారు బి.రాధిక హెచ్చరించారు. రెవెన్యూ సిబ్బందితో మండలంలోని అన్ని గోదావరి రేవులను ఆమె పరిశీలించారు. **సీతానగరం** గోదావరినదిలో వరద ఉధృతి కారణంగా బొబ్బిల్లంక, ములకల్లంక గ్రామాల మధ్య రోడ్డు మార్గం నీట మునిగింది. రెండు గ్రామాల మధ్య రాకపోకలకు అంతరాయం ఏర్పడింది. గోదావరి నదిపై రాకపోకల కోసం అధికారులు మర బోట్లు ఏర్పాటు చేశారు. నదీ తీరంలో గోదావరి లంకలు నీటమునిగాయి. వరద పెరిగిన కారణంగా ములకల్లంక నుండి పురుషోత్తపట్నం వరకూ ఉన్న ఏటుగట్టుకు వరద తాకిడి ఎక్కువవుతోంది.

చేనేత కార్మికులకు అండగా ప్రభుత్వం

మంత్రి పినిపే విశ్వరూప్

లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న మంత్రి, కలెక్టర్

ప్రజాశక్తి-అమలాపురం

చేనేత కార్మికులకు చేయూతనిచ్చి వారి స్థితిగతులను మెరుగుపరిచే దిశగా వైయస్ఆర్ నేతన్న నేస్తం పథకాన్ని రాష్ట్ర ప్రభుత్వం తీసుకుని వచ్చిందని రవాణా శాఖ మంత్రి పి.విశ్వరూప్ పేర్కొన్నారు. శుక్రవారం తిరుపతి జిల్లా వెంకటగిరి నుంచి ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి వైయస్ఆర్ నేతన్న నేస్తం ఐదో విడత నిధులను లబ్ధిదారుల ఖాతాలకు నగదు జమ చేశారు. ఈ కార్యక్రమాన్ని స్థానిక కలెక్టరేట్ నుంచి ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, ఎంఎల్ఎ కె.చిట్టిబాబు, కలెక్టర్ హిమాన్షు శుక్లా వర్చువల్ విధానంలో వీక్షించారు. అనంతరం లబ్ధిదారులను ఉద్దేశించి మంత్రి విశ్వరూప్ మాట్లాడారు. చేనేత కార్మికుల సంక్షేమమే లక్ష్యంగా సొంత మగ్గం కలిగిన ప్రతి చేనేత కుటుంబాన్ని ఆదుకునే విధంగా ప్రతి ఏడాదీ రూ.24 వేల ఆర్థిక సహాయం అందించినట్టు చెప్పారు. వరుసగా ఐదో ఏడాది వైయస్సార్ నేతన్న నేస్తం ఆర్థిక సహాయాన్ని అందించినట్లు తెలిపారు. నేతన్నల జీవనాన్ని మెరుగుపరిచే సమున్నత ఆశయంతో ఆర్థిక సహాయం అందించి వారి ఉత్పత్తులకు ప్రోత్సాహకాన్ని కాక అంతర్జాతీయంగా ఇ-కామర్స్ ద్వారా మార్కెటింగ్ సౌలభ్యం కల్పించినట్టు చెప్పారు. మగ్గం పైనే ఆధారపడి జీవనం సాగించే చేనేత కుటుంబాలకు అండగా నిలిచే విధంగా ఆర్థిక సహాయాన్ని అందించి భరోసాగా నిలుస్తున్నట్టు చెప్పారు. స్వాతంత్ర ఉద్యమంలో చేనేత రంగం కీలకపాత్ర పోషించిందన్నారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా 4,408 చేనేత సహకార సంఘాలు పథకానికి అర్హతను సాధించాయని, ఒక్కొక్కరికీ రూ.24 వేల చొప్పున మొత్తం రూ.10 కోట్ల, 57 లక్షల 92 వేల నేరుగా వారి వారి బ్యాంక్ ఖాతాలో జమ చేసినట్లు చెప్పారు. అవసరమైన ముడి పదార్థాలు, నూలు ఇతర ఇన్‌పుట్‌లను కొనుగోలు చేయడానికి అర్హులైన నేత కార్మికులకు ఈ ఆర్థిక సహాయం ఉపయోగపడుతుందన్నారు. ఉత్పాదకత, సామర్థ్యాన్ని మెరుగుపరచుకోవడానికి, పవర్ లూమ్స్, హ్యాండ్లూమ్స్, ఇతర నేత యంత్రాల కొనుగోలు కోసం ఈ పథకం సహాయం అందిస్తోందన్నారు. అనంతరం మెగా చెక్కును లబ్ధిదారులకు అందించారు. ఈ కార్య క్రమంలో హితకారిణి సమాజం అధ్యక్షులురాలు కాశీ బాల మునికుమారి, పెద్దిరాజు పాల్గొన్నారు.

సిఎం పర్యటన ఏర్పాట్ల పరిశీలన

ఈ నెల 26న ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి డాక్టర్ అంబేద్కర్ కోనసీమ జిల్లా పర్యటనకు సంబంధించి ఏర్పాట్లను మంత్రి పినిపే విశ్వరూప్ శుక్రవారం పరిశీలించారు. కలెక్టర్ హిమాన్షు శుక్లా, ఎస్‌పి ఎస్.శ్రీధర్, ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, ఎంఎల్ఎ కొండేటి చిట్టిబాబు, ఆర్‌డిఒ వసంత రాయుడుతో కలిసి ఆయన ఏర్పాట్లను పరిశీలించారు.

బాస్కెట్‌బాల్ పోటీలు ప్రారంభం

జ్ఞాపికలు అందిస్తున్న మంత్రి వేణు

ప్రజాశక్తి-రామచంద్రపురం

పట్టణంలోని జూనియర్ కళాశాల గ్రౌండ్‌లో శుక్రవారం అంతర్ జిల్లాల జూనియర్ బాస్కెట్ బాల్ పోటీలను మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ప్రారంభించారు. నిర్వాహకులు గన్నమనేని చక్రవర్తి ఏర్పాటు చేసిన ప్రారంభ సభలో మంత్రి మాట్లాడుతూ జిల్లాస్థాయిలో 13 జిల్లాల క్రీడాకారులు పాల్గొని రాష్ట్రస్థాయి ఎంపికలు సిద్ధం చేయడం గొప్ప విషయం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రముఖ వైద్యులు డాక్టర్ సి.స్టాలిన్ మున్సిపల్ చైర్మన్ గాదంశెట్టి శ్రీదేవి, మోడరన్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ జివి.రావు పాల్గొన్నారు.

మణిపూర్‌లో ఆదివాసీలకు రక్షణ కల్పించాలి

ప్రజాశక్తి-అమలాపురం, ముమ్మిడివరం, మండపేట

మణిపూర్‌లో ఆదివాసీలకు రక్షణ కల్పించాలని దళిత బహుజన మహిళా శక్తి జాతీయ కన్వీనర్ కొంకి రాజమణి డిమాండ్ చేశారు. గడియార స్తంభం సెంటర్‌లో శుక్రవారం పెద్ద ఎత్తున ధర్నా నిర్వహించారు. ఆదివాసీ స్త్రీలను నగ్నంగా ఊరేగించి సామూహిక అత్యాచారాలకు పాల్పడితే దీనిపై కేంద్ర ప్రభుత్వం ఉదాసీనత కనుబరుస్తోందన్నారు. ఆధిపత్య వర్గాలకు ఒకవిధంగా దళిత ఆదివాసీలకు ఒకవిధంగా ప్రభుత్వాలు న్యాయం చేస్తున్నాయన్నారు. మణిపూర్‌లో 77 రోజులుగా హింస జరుగుతున్నా కేంద్ర ప్రభుత్వం మౌనం వహిస్తూ ఓట్ల రాజకీయాలు చేస్తోందన్నారు. ఈ కార్యక్రమంలో బూల తులసీమణి, కాశీ పద్మావతి, న్యాయవాది జల్లి మహాలక్ష్మి, బీర మంగాదేవి, ఉప్పే కళ్యాణి, జయలక్ష్మి పాల్గొన్నారు. మణిపూర్ రాష్ట్రంలో ప్రభుత్వాన్ని బర్తరఫ్ చేసి వెంటనే రాష్ట్రపతి పాలన విధించాలని రిపబ్లికన్ పార్టీ జిల్లా ప్రధాన కార్యదర్శి చీకురిమెల్లి శ్రీనివాస్, ముమ్మిడివరం నియోజకవర్గం కన్వీనర్ పంతగడం నరసింహమూర్తి ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. మణిపూర్ రాష్ట్రంలో మానవ హక్కుల ఉల్లంఘన జరుగుతోందన్నారు. బిజెపి పాలిత రాష్ట్రాల్లో మతం, కులం ముసుగులో మహిళలపై అత్యాచారాలు, హత్యలు పెరిగిపోయాయని ఆరోపించారు. అమలాపురం ఎఎంసి కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో నిరసన తెలిపారు. జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఎండి అమిదునిషా, టి.నాగ వరలక్ష్మి, ఎం.మేరీ, ఎం.దుర్గ, కె.దుర్గ, తలుపులమ్మ, ఎన్.సోమాలమ్మ పాల్గొన్నారు. మణిపూర్ ఘటనలో దోషులను కఠినంగా శిక్షించాలని సిఐటియు జిల్లా కార్యదర్శి కె.కృష్ణవేణి డిమాండ్ చేశారు. దేశంలో మహిళలకు బిజెపి ప్రభుత్వంలో రక్షణ లేకుండా పోయిందని ఆవేదన వ్యక్తం చేశారు.

ఆర్థిక సాయం అందజేస్తున్న ప్రతినిధులు

స్వర్ణకారుని కుటుంబానికి పలువురి ఆర్థిక సాయం

ప్రజాశక్తి-అమలాపురం

అయినవిల్లి మండలం మూలపాలెం చెందిన స్వర్ణకారుడు మొగలి శ్రీనివాస్ భార్యకు తలలో కేన్సర్ కంతి ఆపరేషన్ నిమిత్తం విశ్వబ్రాహ్మణ ఐక్యత ఫౌండేషన్ తరపున రూ.5000 ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో వరదా చిన్నసత్తిబాబు, మానేపల్లి సత్య ప్రకాష్, ధనాలకోట పల్లంరాజు, శ్రీను, పూడి గణేష్, గురజాపు ఏసు, తమిరి సాయి భరత్ పాల్గొన్నారు.

రూ.10 కోట్లతో పలు అభివృద్ధి పనులు

ప్రజాశక్తి-అమలాపురం

జిల్లా పరిధిలో ఎంపీ లాడ్స్ నిధులు సుమారు రూ.10 కోట్లతో పలు పనులు పూర్తి చేసినట్టు ఎంపీ చింతా అనురాధ తెలిపారు. అమలాపురం పంచాయతీ రాజ్ డివిజన్ ఆఫీస్‌లో శుక్రవారం ఆమె పనుల పురోగతిపై సమీక్షించారు. కొన్నిచోట్ల టెండర్లు ఖరారు కావాల్సి ఉందన్నారు. రాబోయే, సంవత్సరంలో గతంలో మిగిలి పోయిన రూ.6 కోట్లు, ఈ ఏడాది రూ.5 కోట్లు ఆరు నెలల్లో ఖర్చు చేయాలన్నారు. ఈ సమావేశంలో ఇఇ చంటిబాబు, ప్రాజెక్ట్స్ డిఇ అన్యం రాంబాబు, ఎఇలు కొండలరావు, సత్యనారాయణ, చిన్నం రాజు తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయరంగ సమస్యలపై స్పందించాలి

ప్రజాశక్తి-అమలాపురం

వ్యవసాయ రంగ సమస్యలపై అధికారులు స్పందించి వెంటనే తగు పరిష్కార మార్గాలు చూపాలని వ్యవసాయ సలహా మండలి జిల్లా కమిటీ అధ్యక్షులు మోటూరి సాయి పేర్కొన్నారు. శుక్రవారం వ్యవసాయ సలహా మండలి కమిటీ సమావేశం అధ్యక్షులు మోటూరి సాయి అధ్యక్షతన, కమిటీ సభ్యులు వివిధ సంబంధిత శాఖల అధికా రులతో నిర్వహించారు. ఈ సందర్భంగా సాయి మాట్లాడుతూ క్షేత్రస్థాయిలో ఉన్న సమస్యలను పరిష్కరిస్తూ రైతులు తాము చేపట్టిన వ్యవసాయ సాగును లాభసాటిగా మార్చి ఆర్థికంగా బలోపేతం చేయాలని సూచించారు. మార్కెట్ ఇంటిలిజెన్సీ, వ్యవసాయ సాంకేతికతను, వైవిధ్యతను రైతులకు అన్వయించి ఆధునిక పోకడలు ఆచరింప చేయడం ద్వారా రైతులను అధిక దిగుబడులు సాధించే దిశగా ప్రేరేపించాలని అధికారులకు సూచించారు. జిల్లాలో పలుచోట్ల డ్రైనేజీ సమస్యలు ఉన్నాయని వాటిపై తక్షణమే స్పందించి రైతాంగానికి పంట ముంపు బెడదను తప్పించాలని సూచించారు. రాష్ట్ర అగ్రికల్చర్ మిషన్ సభ్యులు జిన్నూరి రామారావు మాట్లాడుతూ కాలువలలో తూడు గుర్రపుడెక్క పేరుకుపోవడంతో కాలువ శివారు భూములకు సాగునీరు అందడంలో ఇప్పటికీ ఇబ్బందులు ఉన్నాయన్నారు. వాటిపై జల వనరుల శాఖ ఇంజనీర్లు ప్రత్యేక దృష్టి కేంద్రీకరించాలని సూచించారు. రైతు భరోసా కేంద్ర స్థాయి నుంచి వచ్చిన సలహాలు సూచనలపై అధికార యంత్రాంగం దృష్టి పెడుతూ రైతాంగానికి అన్ని విధాలా చేదోడు వాదోడుగా నిలవాలని ఆయన సూచించారు. నామినేషన్, టెండర్ విధానంలో డ్రైన్లు వంటకాలువలో తూడు తొలగింపుకై చేపట్టిన పనులను సకాలంలో పూర్తిచేసి సాగునీటి ఇబ్బందులు ఎక్కడ తలెత్తకుండా చర్యలు తీసుకోవా లన్నారు. డ్రైన్లలో కెమికల్ స్ప్రేయింగ్ ద్వారా పూడికను తొలగించాలని అధికారులను కోరారు. కిసాన్ డ్రోన్స్ ఉపయోగం గురించి రైతాంగానికి తెలపాలన్నారు. సలహా మండలి సభ్యులు గుత్తుల రమేష్ పలు సమస్యలను మండల దృష్టికి తెచారు. జిల్లా వ్యవసాయ అధికారి ఎ.బోసు బాబు, సహాయ సంచాలకులు కె.నాగేశ్వరరావు, షంషీ, వెంకట రామారావు, డ్వామా పథకం సంచాలకులు ఎస్.మధుసూదన్, ఎల్‌డిఎం ప్రసాద్, జిల్లా పౌరసరఫరాల మేనేజర్ ఎస్.సుధా సాగర్, డ్రైనేజీ శాఖ డిఇ ఎంపీ కిషోర్, జలవనుల శాఖ ఇంజనీర్లు శ్రీనివాసరావు, జిల్లా ఉద్యాన అధికారి బి.వి రమణ, కమిటీ సభ్యులు పాల్గొన్నారు.

ఘనంగా టిడిపి నేత ఫణి పుట్టిన రోజు



ఫణి పుట్టినరోజు వేడుకల్లో టిడిపి శ్రేణులు

ప్రజాశక్తి - అంబాజీపేట

టిడిపి మండల ప్రధాన కార్యదర్శి గుడాల ఫణి పుట్టినరోజు వేడుకలను ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఫణితో పుట్టిన రోజు కేక్‌ను కట్ చేయించారు. పూలదండలు వేసి శాలువాతో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు నాయకులు మాట్లాడుతూ పార్టీ కోసం నిరంతరం శ్రమిస్తున్న యువ నాయకుడు ఫణి భవిష్యత్తులో మరిన్ని పుట్టినరోజులు జరుపుకోవాలని ఆకాంక్షించారు. సీనియర్ నాయకులు వక్కలంక బుల్లియ్య, అరిగెల బలరామ్మూర్తి, జివి.రాఘవులు, బి.పెదబాబు, నేదునూరి వీర్రాజు, సర్పంచ్‌లు బొండాడ నాగమణి, జల్లి బాలరాజు, ఎంపిటిసి సభ్యులు పబ్బినీడి రాంబాబు, ఎన్.వి.సుబ్బారావు, చిన్నం విజయారావు, గోగు రమేష్, మందపాటి కిరణ్ కుమార్, దొమ్మేటి శ్యామ్, ఎన్‌వి.రమణబాబు, బిబి.జోగేష్, నియోజకవర్గ నాయకులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.

కార్టూ'నిజం'



సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఎల నిరసన

విఆర్‌ఎలు పలుచోట్ల శుక్రవారం ఆందోళనలు చేపట్టారు.

ప్రజాశక్తి-యంత్రాంగం

ఆత్రేయపురం తహశీల్దారు కార్యాలయం వద్ద నిరసన తెలిపారు. వీరికి సిఐటియు నాయకులు భాస్కరరావు మద్దతు తెలిపారు. **ఐ.పోలవరం** తహశీల్దార్ కార్యాలయం వద్ద సిఐటియు మద్దతుతో రెండో రోజు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్ మాట్లాడారు. విఆర్‌ఎలకు కనీస వేతనం రూ.26 వేలు ఇవ్వాలని, డిఎను వేతనం నుండి మినహాయించడాన్ని విరమించుకోవాలని, డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో గాలి సత్యనారాయణ, వీధి గంగాధరరావు, పెన్నాడ సత్యనారాయణ, ఎ.వెంకటేష్ పాల్గొన్నారు. **ముమ్మిడివరం** విఆర్‌ఎలకు సిఐటియు జిల్లా కార్యదర్శి గుదే దుర్గాప్రసాద్, మండల అధ్యక్షుడు నిమ్మకాయల వెంకటేష్ సంఘీభావం తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఉద్యోగుల సంఘం నాయకులు పట్టా శివప్రసాద్, అజయ్ కుమార్, అరుణ్ కుమార్, మగాపు పరశురాముడు, దుర్గారావు, సత్యనారాయణ, అర్జున్ రావు, రమణాతి సత్యనారాయణ, పాము భారతి, కనుమూరు లోవలక్ష్మి పాల్గొన్నారు. **ఆలమూరు** తహశీల్దారు కార్యాలయం వద్ద రెండో రోజు దీక్షా కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ ఈ కార్యక్రమంలో మండల విఆర్‌ఎల సంఘ అధ్యక్షుడు తాతపూడి ఇస్సాక్, కార్యదర్శి కంతేటి శివరామ్, యార్లగడ్డ జీవరత్నం, నాగేశ్వరరావు, చోడవరపు రామలక్ష్మి, షేక్ బషీర్, మంగాలక్ష్మి, కోట లక్ష్మి, వెంకటాద్రి, కుందేటి శ్రీను, ఏసు, తదితరులు పాల్గొన్నారు. **కపిలేశ్వరపురం** తహశీల్దారు కార్యాలయం వద్ద ధర్నాను ఉద్దేశించి పలివెల నాగేశ్వరరావు, కె.శ్రీనివాసరావు, పలివెల ప్రకాశరావు మాట్లాడారు. అడపాక శివ ప్రసాద్, ముమ్మిడివరపు జానకి బాబు, సాక వీర్రాజు, తిప్పర్తి నారాయణరావు, కప్పల చంద్రశేఖర్ పాల్గొన్నారు. **ఉప్పలగుప్తంలో** మాజీ ఎంఎల్ఎ ఆనందరావు విఆర్‌ఎలకు మద్దతు తెలిపారు. దేశంశెట్టి లక్ష్మినారాయణ, అరిగెల నానాజీ, ఉందుర్తి అంజాలరావు, జల్లి రాంజీ, నేదునూరి పట్టాభి రామయ్య, దోనిపాటి రెడ్డి, మధుర పరంజ్యోతి, మాగాపు సత్యనారాయణ పాల్గొన్నారు.

ఐ.పోలవరంలో విఆర్‌ఎల దీక్ష

డిగ్రీ కాలేజీని ఆలమూరులోనే కొనసాగించాలి

ప్రజాశక్తి - ఆలమూరు

డిగ్రీ కళాశాలను ఆలమూరులోనే కొనసాగించాలని మాజీ ఎంఎల్ఎ బండారు సత్యానందరావు డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన మాట్లాడారు. నియోజకవర్గ అభివృద్ధికి కొత్త ప్రాజెక్టులు, సంస్థలను తీసుకురావాలి కానీ ఉన్న సంస్థలు సైతం తరలిపోతుంటే స్థానిక ఎంఎల్ఎ నిమ్మకు నీరెత్తినట్టు వ్యవహరించడం సరికాదన్నారు. దశాబ్దాల నిరీక్షణతో ప్రభుత్వ డిగ్రీ కళాశాలను 2009-2014 మధ్య కాలంలో తాను ఎంఎల్ఎగా ఉన్నప్పుడు తీసుకు వచ్చామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వ హయాంలో కళాశాల అభివద్ధి కోసం అధ్యాపకులను ఏర్పాటు చేసి మౌలిక సదుపాయాలను కల్పించామన్నారు. గత ప్రభుత్వ హయాంలో జరిగిన అభివద్ధి తప్ప గడచిన నాలుగేళ్లలో కళాశాలకు కావలసిన ఏ విధమైన సదుపాయాలు, సౌకర్యాలు ఈ ప్రభుత్వం కల్పించలేదన్నారు. కళాశాల అమలాపురం తరలిపోనుందని తెలిసిన సమయంలో సైతం స్థానిక ఎంఎల్ఎ మాట్లాడకుండా ఉండటాన్ని ఆయన తప్పు పట్టారు. వెంటనే కళాశాల గురించి ప్రభుత్వ ఉన్నతాధికారులు, ఉన్నత విద్యాశాఖ మంత్రితో మాట్లాడి ప్రభుత్వ కళాశాల ఆలమూరులోనే ఉండేలా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మెర్ల గోపాలస్వామి, నాయకులు పాల్గొన్నారు.

నారాయణరావుకు అభినందన

మండపేట : పోస్టల్ లైఫ్ ఇన్సూరెన్స్ పథకంలో రూ.50 లక్షల పాలసీ, రూ.1,28,000 ప్రీమియం చేయించిన పోస్టల్ ఉద్యోగి కె.వి.నారాయణరావును రాజమండ్రి పోస్టల్ అసిస్టెంట్ సూపరింటెండెంట్ జి.రామకృష్ణ ప్రత్యేకంగా అభినందించారు. శ క్రవారం స్థానిక పోస్టాఫీసును ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండపేట పోస్టల్ సిబ్బంది కేంద్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను అమలు చేయడంలో ముందున్నారని ప్రశంశించారు. నారాయణరావు వృత్తి పట్ల ఎంతో నిబద్ధత కలిగిన సీనియర్ ఉద్యోగి అన్నారు. ఈ కార్యక్రమంలో ఐపి.తాతినాయుడు, పోస్ట్ మాస్టర్ ఎన్.శ్రీనివాస్ రెడ్డి, టి.పుల్లేశ్వరరావు, కొండపల్లి సూర్యనారాయణ, వి.గోవింద్, ఎండిఎం.షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

చెముడులంకలో తాటాకిల్లు దగ్ధం

ప్రజాశక్తి - ఆలమూరు

లంక గ్రామాల ముఖ్య కేంద్రమైన చెముడులంకలో శుక్రవారం అగ్ని ప్రమాదంలో తాటకిల్లు పూర్తిగా దగ్ధమయ్యింది. రెండు కుటుంబాలకు చెందిన ముత్తాబత్తుల వీర్రాజు, ముత్తాబత్తుల చిన్న కట్టు బట్టలతో మిగిలారు. మండపేట అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకొని మంటలు పక్క ఇళ్లకు వ్యాపించకుండా చర్యలు చేపట్టారు. ఆస్తి నష్టం సుమారు రూ.3 లక్షలు ఉంటుందని అంచనా వేశారు. గ్రామ సర్పంచ్ తమ్మన శ్రీనివాసు ఎంఎల్ఎ చిర్ల జగ్గిరెడ్డికి ప్రమాద విషయం తెలపడంతో ఆయన ఘటనా స్థలానికి చేరుకున్నారు. బాధిత కుటుంబాలను ఓదార్చి, ఒక్కొక్కరికి రూ.15 వేలు, 50 కిలోల బియ్యం, నూతన వస్త్రాలు, వంట పాత్రలు తక్షణసాయంగా అందించారు. సర్పంచ్ తమ్మన శ్రీనివాసు మరో రూ.5 వేలు, 50 కిలోల బియ్యాన్ని అందజేశారు. తహశీల్దారు ఐపి శెట్టి, కార్యదర్శి యు.రేణుక, దొండపాటి వెంకటేశ్వరరావు, మాజీ సర్పంచులు బి.వీర వెంకటరావు, నాగిరెడ్డి సత్యనారాయణ, అడబాల వీర్రాజు, దొండపాటి చంటి, దొండపాటి శ్రీను, మోటూరి సురేష్, తమ్మన గోపాలకష్ణ, తదితరులు ఉన్నారు.

పలుచోట్ల జగనన్న సురక్ష

ప్రజాశక్తి -యంత్రాంగం

అమలాపురం రూరల్ రాష్ట్ర ప్రభుత్వం చిట్టచివరి లబ్ధిదారుని వరకు సంక్షేమ పథకాల లబ్ధిని చేకూర్చాలని లక్ష్యంతో పని చేస్తోందని మంత్రి విశ్వరూప్ పేర్కొన్నారు. తాండవపల్లిలో సర్పంచ్ గంగుమళ్ల ఏసుబాబు అధ్యక్షతన ఏర్పాటు చేసిన జగనన్న సురక్ష కార్యక్రమంలో ఆయన పలువురికి సర్టిఫికెట్లు పంపిణీ చేశారు. ఎంఎల్‌సి బొమ్మి ఇజ్రాయిల్, ఎంపిపి కుడిపూడి భాగ్యలక్ష్మి, జెడ్‌పిటిసి పందిరి శ్రీహరి, రామ్ గోపాల్ పాల్గొన్నారు. **ఆలమూరులో** తహశీల్దారు ఐపి.శెట్టి, ఎంపిడిఒ కె..జాన్ లింకన్, సర్పంచ్ నాతి లావణ్య కుమార్ రాజా, పినపళ్లలో సర్పంచ్ సంగీత సుభాష్ అధ్యక్షతన జగనన్న సురక్ష కార్యక్రమాన్ని నిర్వహించారు. రావాడ సత్తిబాబు, షరీఫ్, కార్యదర్శులు సంజీవ రెడ్డి, వీర్రాజు పాల్గొన్నారు. **కాట్రేనికోన** పెనుమల్లె సచివాలయంలో ఎంఎల్ఎ పొన్నాడ వెంకట సతీష్ కుమార్ పాల్గొన్నారు. అనంతరం ధ్రువపత్రాలు అందజేశారు. పల్లంకుర్రులో నల్లా నరసింహమూర్తి, నడింపల్లి సూరిబాబు, జెడ్‌పిటిసి నేల కిషోర్, నాతి అలివేణి, వంకా ఏడుకొండలు, చొల్లంగి శ్రీలక్ష్మి వెంకటేశ్వరరావు, గంటి వెంకట సుధాకర్, నాతి సత్యనారాయణ, వి.నాగభూషణం, బీర సత్యనారాయణ, తహసీల్దార్ సత్యనారాయణ, ఎంపిడిఒ ఎస్.వెంకటాచలం పాల్గొన్నారు.

నేరాలు ఘోరాలు

రోడ్డు ప్రమాదంలో యువకుని మృతి

ప్రజాశక్తి - పిఠాపురం

పట్టణంలోని స్థానిక 216వ జాతీయ రహదారిపై శుక్రవారం జరిగిన రోడ్డు ప్రమాదంలో యువకుడు మతిచెందాడు. పోలీసులు, స్థానికులు తెలిపిన వివరాల మేరకు ఎస్.దుర్గాప్రసాద్ (26) బైకుపై అగ్రహారం నుంచి రాయవరం వైపుగా వెళ్తున్నాడు. ఈ సమయంలో కత్తిపూడి నుంచి కాకినాడ వైపు వెళ్తున్న కారు వేగంగా వచ్చి ఢీకొంది. ఈ ప్రమాదంలో దుర్గాప్రసాద్‌కు తీవ్ర గాయాలయ్యాయి. చికిత్స నిమిత్తం దుర్గాప్రసాద్‌ను పిఠాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. ప్రథమ చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం కాకినాడకు తరలిస్తుండగా పరిస్థితి విషమించడంతో మార్గమధ్యంలోనే మతిచెందాడు. మృతుని కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామని ఎస్ఐ తెలిపారు.

చోరీ కేసులో నాలుగు నెలల జైలు

ప్రజాశక్తి -సామర్లకోట రూరల్

చోరీ కేసులో నేరం రుజువు కావడంతో నాలుగు నెలలు జైలు శిక్ష విధిస్తూ శుక్రవారం కాకినాడ స్పెషల్ మొబైల్ కోర్టు మెజిస్ట్రేట్ ఉపాలక్ష్మికుమారి తీర్పునిచ్చారని సిఐ కె.దుర్గాప్రసాద్ తెలిపారు. బ్రౌన్‌పేట దంగేటి లక్ష్మణరావు ఇంట్లో గతేడాది ఏప్రిల్ 24న చోరీ జరిగిందన్నారు. అప్పటి ఎస్ఐ తోట సునీత కేసు దర్యాప్తు చేశారన్నారు. పెద్దాపురం సిఐ అబ్దుల్ నబీ ఆధ్వర్యంలో నిందితుడు దొంగ రామకృష్ణను అరెస్టు చేశారన్నారు. రూ.3.50 లక్షలు బంగారం రికవరీ చేసి కోర్టుకు తరలించారని తెలిపారు.

గ్యాస్ ప్రమాదంలో మహిళకు తీవ్రగాయాలు

ప్రజాశక్తి -కరప

కరపలో ఒక ఇంటిలో మహిళ వంట చేస్తుండగా గ్యాస్ లీకై మంటలలో చిక్కుకోవడంతో తీవ్రంగా గాయపడింది. కరప గ్రామంలో మంగతాయారు అనే వికలాంగురాలు ఇంట్లో వంటచేస్తుండగా గ్యాస్ సిలిండర్ రెగ్యులేటర్ నుంచి గ్యాస్ లీకై అగ్ని ప్రమాదం సంభవించింది. మంటలు ఆమె నైటీకి వ్యాపించాయి. ఈ ప్రమాదంలో ఆమె తీవ్రంగా గాయపడింది. కుటుంబ సభ్యులు ఆమె వెంటనే కాకినాడ జిజిహెచ్‌కు తరలించారు.

మనస్తాపంతో వ్యక్తి ఆత్మహత్య

ప్రజాశక్తి -దేవరపల్లి

మనస్తాపం చెంది యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న ఘటన దేవరపల్లి మండలం గౌరీపట్నం కొండగూడెం ప్రాంతంలో గురువారం సాయంత్రం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల మేరకు బెజవాడ సాయి(20)కి జనవరిలో వివాహం నిశ్చయమైంది. ఈ మధ్యకాలంలో తన నాయనమ్మ మృతి చెందడం వల్ల వివాహం ఆలస్యమవుతుందని మనస్తాపానికి గురయ్యాడు. దీంతో కేబుల్ వైర్‌తో ఉరేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. అనుమానాస్పద మృతి కింద కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

బైకు చోరీ కేసులో జైలు

ప్రజాశక్తి-కపిలేశ్వరపురం

బైకు చోరీ కేసులో నేరం రుజువు కావడంతో మూడు నెలల జైలు శిక్ష , వెయ్యి రూపాయలు జరిమానా విధిస్తూ ఆలమూరు జెఎఫ్‌సిఎం కోర్టు జడ్జి కె.దీపదైవకృప శుక్రవారం తీర్పు చెప్పినట్లు అంగర ఎస్ఐ జి.చంటి తెలిపారు. కోరుమిల్లికి చెందిన ఆకులపాటి సత్యనారాయణ తన బైకు పోయిందని 2019లో అప్పటి ఎస్ఐ ఎం.ఏసుబాబు కేసు నమోదు చేశారు. అనంతరం వచ్చిన ఎస్ఐ బి.సంపత్‌కుమార్ కేసు దర్యాప్తు చేశారు. సోమేశ్వరానికి చెందిన దాసరి దుర్గాప్రసాద్‌ను నిందితునిగా గుర్తించి కోర్టులో హాజరుపరిచారు.

నిర్మాణ పనుల పూర్తికి ఆదేశం

కాకినాడ : ప్రభుత్వ శాశ్వత భవన నిర్మాణ పనులను త్వరితగతిన పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని కలెక్టర్ డాక్టర కృతికాశుక్లా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్‌లో గ్రామ సచివాలయం, ఆర్‌బికెలు, వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్‌ల భవన నిర్మాణ పనుల పురోగతిపై కలెక్టర్ సంబంధిత అధికారులతో సమీక్ష చేశారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధి ం నిధులతో సచివాలయం, ఆర్‌బికెలు, వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాల నిర్మాణం చేపట్టామన్నారు. కాకినాడ డివిజన్‌లో 189 సచివాలయాలకు 96, 89 ఆర్‌బికెలకు 42, 94 వైఎస్ఆర్ విలేజ్ క్లినిక్ భవనాలకు 27 పూర్తయ్యాయన్నారు. పెద్దాపురం డివిజన్‌లో ఇప్పటి వరకు 210 సచివాలయాలకు 96, 106 ఆర్‌బికెలకు 36 పూర్తి చేశారన్నారు. మిగిలిన వాటిని త్వరితగతిన పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో డ్వామా పీడీ ఎ.వెంకటలక్ష్మి, పంచాయతీరాజ్ ఎస్ఇ ఎం.శ్రీనివాసు, కాకినాడ, పెద్దాపురం డిఎల్‌డిఒలు పి.నారాయణమూర్తి, కెఎన్‌విఎస్.ప్రసాద్‌రాజు తదితరులు పాల్గొన్నారు.

అర్జీలను గడువులోగా పరిష్కరించాలి

కాకినాడ : ఎస్‌సి, ఎస్‌టి ప్రజల సమస్యల పరిష్కారం నిమిత్తం నిర్వహిస్తున్న ప్రత్యేక స్పందన కార్యక్రమంలో అందిన అర్జీలను తప్పనిసరిగా గడువులోపు పరిష్కరించాలని జెసి ఎస్.ఇలాక్కియా అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ స్పందన హాల్లో ఎస్‌సి, ఎస్‌టి ప్రత్యేక స్పందన కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఒ కె.శ్రీధర్‌రెడ్డితో కలిసి జెసి పాల్గొన్నారు. ప్రజల నుంచి 14 అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా జెసి మాట్లాడారు. జిల్లాలో ఉద్యోగుల సమస్యల పరిష్కారం నిమిత్తం శుక్రవారం 4 గంటల నుంచి 5గంటల వరకు ఉద్యోగుల గ్రీవెన్స్ నిర్వహించారు. ఉద్యోగుల జీతాలు, ఇంక్రిమెంట్స్, బదిలీలు, క్రమశిక్షణ చర్యలు వంటి ఇతర అంశాలపై 20 అర్జీల అందాయి. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ ఎఒ జిఎస్ఎస్.శ్రీనివాసు, వివిధ విభాగాధిపతులు తదితరులు పాల్గొన్నారు.

అలరించిన కూచిపూడి నత్యాలు

పెద్దాపురం: మరిడమ్మ జాతర సందర్భంగా శుక్రవారం సాయంత్రం మరిడమ్మ కళ్యాణ మండపంలో శ్రీబాలత్రిపురసుందరి నత్యనికేతన్ విద్యార్థులు ప్రదర్శించిన కూచిపూడి నృత్యం అందరిని విశేషంగా ఆకట్టుకుంది. 33 మంది నత్య కళాకారులు ప్రదర్శించిన వివిధ నృత్యరీతులు ఆకట్టుకున్నాయి. ఈ కళాకారులను ఆలయ అనువంశిక ధర్మకర్త డాక్టర్ చింతపల్లి బ్రహ్మజీ, అసిస్టెంట్ కమిషనర్ సిహెచ్.రామమోహనరావు ఆధ్వర్యంలో అభినందించి జ్ఞాపకలను అందించారు. బాల త్రిపుర సుందరి నృత్య నికేతన్ డైరెక్టర్, నాట్యాచార బేతా సత్యనారాయణ, అరుణకుమారిలను శాలువాలు, పూలమాలలతో సన్మానించారు.

హామీలు అమలు చేయాలని మున్సిపల్ కార్మికుల నిరాహార దీక్ష

ప్రజాశక్తి - కాకినాడ

రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి మున్సిపల్ కార్మికులకు ఇచ్చిన హామీలు అమలు చేయాలని కోరుతూ ఆంధ్రప్రదేశ్ మున్సిపల్ వర్కర్స్ అండ్ ఎంప్లాయీస్ ఫెడరేషన్ రాష్ట్ర వ్యాప్త పిలుపులో భాగంగా శుక్రవారం నగర పాలక సంస్థ కార్యాలయం వద్ద నిరాహార దీక్ష చేపట్టారు. సిఐటియు జిల్లా అధ్యక్షుడు దువ్వ శేషబాబ్జి ఈ దీక్షలను ప్రారంభించి మాట్లాడారు. ఏళ్ల తరబడి మున్సిపాలిటీ, కార్పొరేషన్లలో సేవలందిస్తున్న కాంట్రాక్టు, అవుట్ సోర్సింగ్ కార్మికులు, ఉద్యోగులను పర్మినెంట్ చేయాలన్నారు. సిఐటియు నగర అధ్యక్షుడు పలివెల వీరబాబు మాట్లాడుతూ శానిటేషన్ వాహన డ్రైవర్లకు హెల్త్ అలవెన్సు ఇవ్వాలన్నారు. క్లాప్ డ్రైవర్లకు జిఒ 7 ప్రకారం రూ.18,500 వేతనం చెల్లించాలన్నారు. వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు ఇప్పించాలన్నారు. కాకినాడ కార్పొరేషన్‌లో పనిచేస్తున్న స్పెషల్ శానిటేషన్ వర్కర్స్‌ను ఆప్కాస్‌లో చేర్చాలన్నారు. కోవిడ్‌లో పనిచేసిన వారికి నూతన నియామకంలో ప్రాధాన్యత ఇవ్వాలన్నారు. వాటర్ వర్క్స్, పార్కులు, స్కూల్స్, సులభ కాంప్లెక్స్ వంటి విభాగాల్లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు కనీస వేతనాలు, వారాంతపు సెలవులు, క్యాజువల్ లీవులు అమలు చేయాలన్నారు. పర్మినెంట్ కార్మికులకు సిపిఎస్ రద్దు చేయాలని, సరెండర్ లీవులు, డిఎ బకాయిలు చెల్లించాలన్నారు. కాంట్రాక్టు కార్మికులకు యూనిఫాం, సబ్బులు, నూనె, చెప్పులు, టవల్స్ అందించాలన్నారు. ప్రభుత్వం స్పందించని పక్షంలో 27న మున్సిపల్ కార్యాలయాల వద్ద, ఆగస్టు 7న కలెక్టరేట్ వద్ద ఆందోళన చేపడతామని తెలిపారు. మండపాటి సూర్యప్రకాష్, ఎం.శివశంకర్, టి.గంగాధర్, బి.సత్తిబాబు తదితరులు దీక్షల్లో కూర్చున్నారు. జె.శ్రీనివాస్, బి.గురుమూర్తి, వి.రమణ, సూరిబాబు, ఇస్మాయిల్, ఎన్.గంగాధర్, శ్రీనివాస్, విజయ, దుర్గాప్రసాద్, శివశ్రీను, రాము, సాగర్, శివరాం, బుజ్జి, లక్ష్మినారాయణ, కె.శ్రీనివాస్, సత్యానందం, పెంటయ్య తదితరులు పాల్గొన్నారు.

గొల్లప్రోలులో దీక్షా శిబిరాన్ని ఉద్దేశించి మాట్లాడుతున్న శేషబాబ్జి

కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయం వద్ద కార్మికుల దీక్షలు

సాయంత్రం సిఐటియు నాయకులు మేడిశెట్టి వెంకట రమణ నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు.

గొల్లప్రోలు : నగర పంచాయతీ శానిటేషన్ కార్మికుల నిరసన శనివారమూ కొనసాగింది. సిఐటియు జిల్లా అధ్యక్షులు శేషబాబ్జి హాజరై మాట్లాడారు. శానిటేషన్ కార్మికులకు రూ.లక్ష జీతం ఇచ్చినా సరిపోదు అని సాక్షాత్తు సిఎం జగన్ చెప్పారన్నారు. కాని ఇప్పుడు కనీస వేతనం కూడా ఇవ్వకపోవడం దారుణమన్నారు. పనికి తగ్గ వేతనం ఇవ్వాలని, చనిపోయిన కార్మికునికి సంబంధించి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలని, కాంట్రాక్టు, అవుట్‌సోర్సింగ్ సిబ్బందిని పర్మినెంట్ చేయాలని డిమాండ్ చేశారు. వీరి దీక్షలకు అంగన్‌వాడీలు, సిఐటియు నాయకులు మద్దతు తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యుడు కుంచే చిన్న, జి.వీరబాబు, నందీశ్వరరావు, బి.అప్పారావు, కె.సత్యవతి, అమల, శానిటేషన్ వర్కర్స్ యూనియన్ నాయకులు సిహెచ్‌వి.రమణ, ఎన్.సింహాచలం, సిహెచ్.రాజు, రామారావు తదితరులు పాల్గొన్నారు..

ఏలేశ్వరం తహశీల్దార్ కార్యాలయం వద్ద నిరసన తెలుపుతున్న విఆర్‌ఎలు

సమస్యలు పరిష్కరించాలని విఆర్‌ఎల ధర్నా

ప్రజాశక్తి - ఏలేశ్వరం

సమస్యలను పరిష్కరించాలంటూ విఆర్‌ఎలు శుక్రవారం స్థానిక తహశీల్దార్ కార్యాలయం వద్ద ధర్నా చేపట్టారు. ఈ సందర్భంగా విఆర్‌ఎల సంఘం అధ్యక్షుడు షేక్ దాదాసాహెబ్ మాట్లాడారు. జగన్మోహన్‌రెడ్డి ఎన్నికల హామీలను అమలు చేయాలన్నారు. డిఎతో కూడిన వేతనాలు ఇవ్వాలని, కారుణ్య నియామకాలు చేపట్టాలని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలన్నారు. ఐదేళ్లపూర్తి చేసిన విఆర్‌ఎలకు విఆర్‌ఒలుగా ఉద్యోగోన్నతి కల్పించాలాన్నరు. ఈ కార్యక్రమంలో సంఘం ఉపాధ్యక్షుడు కొత్తపల్లి సత్యనారాయణ, కార్యదర్శి పాట్లాడా రమేష్, నాయకులు జె.సత్యనారాయణ, ఎ.చంద్రరావు, వి.అజ్జమ్మ, పి.అనురాధ, షేక్ కన్నాసాహెబ్, ఎస్ఎం.సుభానీ తదితరులు పాల్గొన్నారు.

మూడు చక్రాల మోటర్ సైకిళ్ల అందజేత

ప్రజాశక్తి - ఏలేశ్వరం

మండలంలోని లింగంపర్తిలో ముగ్గురు వికలాంగులకు మూడు చక్రాల మోటార్ సైకిళ్లను ప్రత్తిపాడు ఎంఎల్‌ఎ పర్వత పూర్ణచంద్రప్రసాద్ శుక్రవారం అందించారు. ఆయన మాట్లాడుతూ వికలాంగులు ఆత్మస్థయిర్యంఓ ముందుకు సాగాలన్నారు. విద్య ఉద్యోగాల్లో ప్రత్యేక రాయితీలు, పెన్షన్ సౌకర్యంతో పాటు అనేక పథకాలను వికలాంగుల కోసం ప్రభుత్వం అందిస్తుందన్నారు. వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అలమండ చలమయ్య, లింగంపర్తి పిఎసిఎస్ అధ్యక్షుడు చిక్కాల లక్ష్మణరావు, యార్లగడ్డ రాజాచౌదరి, వైసిపి నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

నేటి నుంచి టేబుల్‌టెన్నిస్ పోటీలు

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక రామారావుపేటలోని శ్రీ ప్రకాష్ సినర్జీ స్కూల్లో ఈనెల 22, 23 తేదీల్లో 'ఫ్యూచర్ స్టార్ టేబుల్ టెన్నిస్ టోర్నమెంట్'ను నిర్వహిస్తున్నామని ఆంధ్రప్రదేశ్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ సీనియర్ వైస్ ప్రెసిడెంట్ సిహెచ్.విజయ్‌ప్రకాష్ తెలిపారు. శుక్రవారం ఆయన మాట్లాడుతూ ఎపి టేబుల్ టెన్నిస్ అసోసియేషన్, కాకినాడ డిస్ట్రిక్ట్ టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఈ పోటీలు జరుగుతాయన్నారు. బాలురు, బాలికలకు అండర్–19, 17, 15, 13,11 విభాగాల్లో డబుల్స్, మిక్సిడ్ డబుల్స్‌లో పోటీలు జరుగుతాయన్నారు. 150 మంది క్రీడాకారులు పాల్గొంటారన్నారు.

నిబంధనలు పాటించని వాహనాలపై కేసులు

ప్రజాశక్తి- రౌతులపూడి

రవాణా శాఖ నిబంధనలు పాటించని వాహనాలపై వాటర్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ శ్రీనివాసు శుక్రవారం కేసులు నమోదు చేశారు. రౌతులపూడి, పి.కొట్టాం రహదారి పలు వాహనాలను ఆయన తనిఖీ చేశారు. నిబంధనలు ఉల్లంఘించిన నాలుగు వాహనాలపై కేసులు నమోదు చేసి, రూ.1.40లక్షల అపరాధరుసుం వసూలు చేశారు.

భవవ నిర్మాణం వేగవంతానికి ఆదేశం

ప్రజాశక్తి - పెద్దాపురం

స్థానిక బంగారమ్మ గుడి సెంటర్లో రూ.80 లక్షలతో నిర్మిస్తున్న అర్బన్ హెల్త్ సెంటర్ భవనం పనులను వేగవంతంగా పూర్తి చేయాలని పబ్లిక్ హెల్త్ ఎస్ఇ సుధాకర్ మున్సిపల్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం ఆయన ఈ పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ ఆగస్టులో భవనాన్ని ప్రారంభించేలా పనులు పూర్తిచేయాలన్నారు. ఆయన వెంట మున్సిపల్ డిఇఇ ఆదినారాయణరావు ఉన్నారు.

నెలాఖరు నాటికి అద్దెల వసూలు

ప్రజాశక్తి - కాకినాడ కార్పొరేషన్

కాకినాడ నగరపాలక సంస్థ ఆధ్వర్యంలోని షాపుల అద్దె బకాయిలు ఈ నెలాఖరులోగా వసూలు చేయాలని మున్సిపల్ కమిషనర్ డాక్టర్ మహేష్‌కుమార్ రావిరాల సిబ్బందిని ఆదేశించారు. కాకినాడ నగరపాలక సంస్థ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. కార్పొరేషన్ ఆధీనంలో గల మున్సిపల్ షాపింగ్ కాంప్లెక్స్, షాప్ రూమ్ బకాయిలు మొత్తం ఈ నెలాఖరులోపు వసూలు చేసేలా ఆర్‌ఐలు చర్యలు తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ నాగ నరసింహారావు, మేనేజర్, ఆర్‌ఐలు పాల్గొన్నారు.

అదనపు పారిశుధ్య సిబ్బందిని నియమించాలి

ప్రజాశక్తి - కాకినాడ

కాకినాడ నగర పాలక సంస్థలో మున్సిపల్ కాంట్రాక్ట్ సిబ్బందిని పర్మనెంట్ చేసి నగర జనాభాకు తగిన రీతిలో పారిశుధ్య నిర్వాహణకు తగిన అదనపు సిబ్బంది నియామకం చేపట్టాలని సామాజిక వేత్త పౌర సంక్షేమ సంఘం కన్వీనర్ దూసర్లపూడి రమణరాజు కోరారు. కార్మికులు చేపట్టిన దీక్షలకు ప్రజల మద్దతుందని తెలిపారు. ముఖ్యమంత్రి ఇచ్చిన హామీతో బాటు వారి డిమాండ్లను నెరవేర్చాలన్నారు. సిబ్బంది సంఖ్య తక్కువగా ఉండటంతో పూర్తిస్థాయిలో శానిటేషన్ జరగట్లేదన్నారు.

మార్కెట్ కమిటీ చైర్మన్ రమణమ్మకు సత్కారం

ప్రజాశక్తి -రౌతులపూడి

మండలంలోని రాజవరం వైసిపి నాయకులు పత్తిపాడు మార్కెట్ కమిటీ చైర్మన్ జిగిరెడ్డి రమణమ్మ ను శుక్రవారం సత్కరించారు. మార్కెట్ కమిటీ చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తరువాత తొలిసారిగా ఆమె రాజవరం వచ్చారు. ఆమెకు పలువురు ఘనంగా స్వాగతం పలికారు. అనంతరం జగనన్న సురక్ష కార్యక్రమంలో పాల్గొని వివిధ రకాల ధ్రువపత్రాలను అందించారు. ఈ కార్యక్రమంలో నాయకులు సోమరౌతు తిరుమల వెంకన్నదొర, ఎంపిటిసి సభ్యులు సీతారామస్వామి, పి.అశోక్, భాస్కర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

రమణమ్మను సత్కరిస్తున్న రాజవరం వైసిపి నాయకులు

పిఠాపురం రైల్వేస్టేషన్‌లో తనిఖీలు నిర్వహిస్తున్న బాంబ్‌స్క్వాడ్, పోలీసులు

రైల్వే స్టేషన్లలో తనిఖీలు

ప్రజాశక్తి - పిఠాపురం, సామర్లకోట రూరల్

పిఠాపురం పట్టణ రైల్వే స్టేషన్‌లో శుక్రవారం బాంబ్ స్క్వాడ్ తనిఖీలు నిర్వహించింది. మాదకద్రవ్యాల తరలింపు, వివివిఎస్.వర్మ, ఎఎస్ఐ ఆధ్వర్యంలో తనిఖీలు జరిగాయి. తొలుత వెయిటింగ్ హాల్, ప్లాట్‌ఫారంపై బ్యాగ్‌లు, లగేజీలను తనిఖీ చేశారు. అనంతరం స్టేషన్‌కు వచ్చిన సింహాద్రి ఎక్స్‌ప్రెస్‌లోనూ తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఎలాంటి వస్తువులు, మాదకద్రవ్యాఉ దొరకలేదని తెలిపారు. రైళ్లలో ప్రయాణించేటప్పుడు ప్రయాణికులు తీసుకోవాల్సిన జాగ్రత్తలు, సామగ్రి భద్రత, ట్రాఫికింగ్ గురించి అవగాహన కల్పించారు. ఈ తనిఖీల్లో ఆర్‌పిఎఫ్ ఎఎస్ఐ వి.వరప్రసాద్, పిఠాపురం ఎస్ఐ కెజెవి.రెడ్డి, స్టేషన్ మాస్టర్ పి.నాగబాబు, సిబ్బంది పాల్గొన్నారు.

సామర్లకోట రూరల్ : గంజాయి తరలింపు నివారణలో బాగంగా సామర్లకోట రైల్వే స్టేషన్లో శుక్రవారం రాత్రి స్పెషల్ ఎన్ఫోర్స్‌మెంట్ బ్యూరో అధికారులు తనిఖీలు నిర్వహించారు. కాకినాడ ఎస్ఇబి ఇన్‌స్పెక్టర్ పి.సునీల్‌కుమార్, ఎక్సైజ్ ఎస్ఐ రామ్మోహనరావు పర్యవేక్షణలో ఈ తనిఖీలు నిర్వహించారు. అనుమానాస్పదంగా ఉన్న ప్రయాణికుల వివరాలను సేకరించారు.

రోటరీ బ్లడ్ బ్యాంక్ చైర్మన్‌గా రామకృష్ణ

ప్రజాశక్తి - కాకినాడ

ట్రస్ట్ హాస్పిటల్ డైరెక్టర్ డాక్టర్ రామకృష్ణ రోటరీ బ్లడ్ బ్యాంక్, హెల్త్ సెంటర్ చైర్మన్‌గా శుక్రవారం బాధ్యతలు స్వీకరించారు. బ్లడ్ బ్యాంక్ సభ్యులు, రొటేరియన్లు వర్మ, ప్రసాద్, ఉదయభాను, గోవిందరాజు, పెద్దరాజు, చిరంజీవి, రెడ్డి వీర్రాజు, రవి రెడ్డి తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ రామకృష్ణ మాట్లాడుతూ బ్లడ్‌బ్యాంక్‌లో భద్రతా నిబంధనలను పెంచుతామన్నారు. అత్యవసర పరిస్థితుల్లో రక్తం, బ్లడ్ కాంపోనెంట్‌లను మరింత సంవద్ధిగా సరఫరా చేసేలా చూస్తానన్నారు. సభ్యుల మద్దతు, అంకితభావంతో పనిచేస్తానని తెలిపారు. ఈ సందర్భంగా పలువురు రామకృష్ణకు అభినందనలు తెలిపారు.

టిడిపితోనే ముస్లిమ్, మైనార్టీలకు భవిష్యత్తు

ప్రజాశక్తి - కాకినాడ

టిడిపితోనే ముస్లిములు, మైనార్టీలకు మెరుగైన భవిష్యత్తు సాధ్యమని మాజీ మేయర్, తెలుగు మహిళ జిల్లా అధ్యక్షులు సుంకర పావని అన్నారు. 32వ డివిజన్ ఆనందభారతి వెనుక జండా వీధి, ముస్లిమ్ విధీ, ఎర్రరోడ్డులో భవిష్యత్‌కు గ్యారెంటీ కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈ కార్యక్రమంలో పావని పాల్గొన్నారు. మినీమేనిఫెస్టో కరపత్రాలు ఇంటింటా పంపిణీ చేశారు. ఆమె మాట్లాడుతు ముస్లిములకు టిడిపి ప్రభుత్వ హయాంలోనే ఇళ్లను నిర్మించారన్నారు. వైసిపి ప్రభుత్వంలో ఎటువంటి సబ్సిడీ రుణాలు కూడా రాలేదన్నారు. రంజాన్ తోఫా, షాదీ తోఫాలను వైసిపి ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. ముస్లిములు, మైనార్టీలకు మంచిరోజులు రావాలంటే చంద్రబాబును సిఎం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కరపత్రాలు పంచుతున్న మాజీ మేయర్ సుంకర పావని

ఇళ్ల స్థలాలపై అధికారుల నిలదీత

ప్రజాశక్తి - తాళ్లరేవు

ప్రజలకు పట్టాలిచ్చి ఇళ్ల స్థలాలు నేటికీ ఎందుకు చూపించలేదని వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షులు టేకుమూడి ఈశ్వరరావు అధికారులను ప్రశ్నించారు. కోరంగి పంచాయతీ సచివాలయం–3 పరిధిలో సీతారామపురంలో జరిగిన జగనన్న సురక్ష కార్యక్రమంలో వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా అధ్యక్షుడు టేకుమూడి ఈశ్వరరావు, దుప్పి అదృష్టదీపుడు అధికారులు, ప్రజాప్రతినిధుల దృష్టికి పలు సమస్యలను తీసుకెళ్లారు. ఈశ్వరరావు మాట్లాడుతూ సీతారామపురంలో అసైన్డ్ భూమిని ప్రభుత్వం కొని వందలాది మందికి పట్టాలు ఇచ్చిందన్నారు. కాని నేటికీ స్థలం చూపించలేదన్నారు. స్థలాలు అప్పగించి ఇల్లు కడతారని ఆశతో లబ్ధిదారులు ఎదురుచూస్తున్నారన్నారు. తాగునీరు సమస్యను పరిష్కరించడానికి వాటర్ ట్యాంకులు మాత్రం నిర్మించారని, నేటికీ పైపులైన్లు వేయలన్నారు. ప్రతాప్ నగర్ నుంచి గుడ్డివాని తూము వరకు ఉన్న డ్రెయినేజీని శుభ్రం చేయించాలన్నారు. మండలంలో జనాభాకు తగ్గట్టుగా మూడు పిహెచ్‌సిలను ఏర్పాటు చేయాలన్నారు.

మహిళలపై దాడులను నిరసిస్తూ ర్యాలీ

ఏలేశ్వరం : రాష్ట్రంలో నానాటికి పెరిగిపోతున్న మహిళలపై దాడులు, అత్యాచారాలను నిరసిస్తూ ప్రత్తిపాడులో టిడిపి మహిళలు ఆత్మగౌరవ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా టిడిపి నియోజకవర్గ పరిశీలకులు మెట్ల రమణబాబు మాట్లాడారు. రాష్ట్రంలో మహిళలపై అత్యాచారాలు, దాడులు, సోషల్ మీడియా ద్వారా వేధింపులు ఎక్కువయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. మహిళలకు రక్షణ కల్పించడంలో వైసిపి ప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. అనంతరం టిడిపి కార్యాలయంలో బూత్ స్థాయి కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముదునూరి మురళీకృష్ణరాజు, బద్ది రామారావు, సూతి బూరయ్య, మూది నారాయణస్వామి తదితరులు పాల్గొన్నారు.

నేతన్న నేస్తంతో ఆర్థిక చేయూత

పెద్దాపురం : ప్రభుత్వం అమలు చేస్తున్న నేతన్న నేస్తం చేనేత కార్మికులకు ఆర్థిక చేయూతనందిస్తుందని హౌసింగ్ కార్పొరేషన్ చైర్మన్ దవులూరి దొరబాబు అన్నారు. శుక్రవారం స్థానిక ముప్పన్న రామారావు వీవర్స్ కమ్యూనిటీ హాల్‌లో చైర్ పర్సన్ బొడ్డు తులసి మంగతాయారు అధ్యక్షతన చేనేత కార్మికులతో జరిగిన సభలో ఆయన మాట్లాడారు. పెద్దాపురం పట్టణంలోని చేనేత కార్మికులకు మొదటి విడత 141 మందికి, 2వ విడత 137 మందికి, 3వ విడత 127 మందికి, 4వ విడత 128 మందికి, 5వ విడత 138 మందికి ఆర్థిక చేయూతను అందించామన్నారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు నెక్కంటి సాయిప్రసాద్, కనకాల మహాలక్ష్మి, మున్సిపల్ కౌన్సిలర్లు నీలం శెట్టి అమ్మాజీ, కట్టా రాజబాబు, కో–ఆప్షన్ సభ్యుడు వాసంశెట్టి గంగ, సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు.

దావా సమను
మహారాజశ్రీ ఆలమూరు జూనియర్ సివిల్ జడ్జి వారి కోర్టులో
ఓ.యస్. నెం. 104/2021
బిట్వీన్:
వేగుళ్ల నారాయణరావు, S/o. (లేటు) సూర్యారావు, వయస్సు 60 సం॥లు, వ్యవసాయం, R/o. డోర్ నెం. 15–5–9, వల్లూరివారి వీధి, మండపేట, మండపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC. –వాది
అండ్
షేక్ సుభాన్ సాహెబ్, S/o. లాల్‌సాహెబ్, వయస్సు 42 సం॥లు, వ్యాపారం, R/o. డోర్ నెం. 15–5–10, వల్లూరివారి వీధి, మండపేట, మండపేట మండలం, డా॥ బి.ఆర్.అంబేద్కర్ కోనసీమ జిల్లా, ఆలమూరు JCJC. –ప్రతివాది
పై నెంబరు గల దావా గ్రంధములో ప్రతివాది అయిన మీరు శ్రీ పై కోర్టు వారి ద్వారా ఎన్ని మారులు సమన్లు పంపినను తీసుకొనకుండా కాలయాపన చేయుచున్నారు. కాబట్టి శ్రీ పై కోర్టు వారు పై గ్రంధములో మీయొక్క హాజరు నిమిత్తం **తేది 31-08-2023 సం॥ నాటికి వాయిదా వేసి ఉన్నారు. సదరు తేదీన ఉదయం గం॥ 10.30 ని॥లకు** మీరు స్వయంగా గాని, ప్లీడరు వారి ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరై పై దావా గ్రంధములో మీ యొక్క వాదనను దఖలు చేసుకొనవలెను. అటుల హాజరు కాని పక్షంలో పై దావా గ్రంధములో శ్రీ కోర్టు వారు మీ పరోక్షమున తీర్మానించుదురు.
వాయిదా తేది: 31-08-2023
(శ్రీ కోర్టు వారి అనుమతితో)
మండపేట **కె.రమేష్‌చౌదరి,** అడ్వకేట్
తేది.21-07-2023 సెల్: 9908133336

యానాం వార్తలు

బీచ్‌రోడ్డుపైకి చేరిన నీరు

రాజీవ్ బీచ్ మార్గంలోకి వరదనీరు

ప్రజాశక్తి - యానాం

ధవలేశ్వరం కాటన్ బ్యారేజీ నుంచి దిగువకు జలాలను వదిలేయడంతో గోదావరి నీటి మట్టం పెరిగి రాజీవ్ బీచ్ మార్గంలోకి వరద నీరు ప్రవేశించింది. ఈ నేథ్యంలో వరద ముంపునకు గురయ్యే లోతట్టు ప్రాంతాలైన ఫెర్రీ రోడ్డు, ఫ్రాన్స్ తిప్ప, గురు కృష్ణాపురం తదితర ప్రాంతాలను ఆర్ఎఒ మునిస్వామి పరిశీలించారు. గురు కృష్ణాపురంలో అధిక వరద నీరు చేరడంతో మోటార్ల సహాయంతో తోడేందుకు చర్యలు చేపట్టారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని ఆర్ఎఒ సూచించారు.

ఎంఎల్ఎ అశోక్‌ను పరామర్శిస్తున్న సిఐటియు నాయకులు

ఎంఎల్ఎ అశోక్‌కు సిఐటియు నాయకులు పరామర్శ

ప్రజాశక్తి - యానాం

ఇటీవల కాలికి శస్త్ర చికిత్స చేయించుకున్న యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్‌అశోక్‌ను సిఐటియు జిల్లా కార్యదర్శి జి.దుర్గాప్రసాద్, సిఐటియు కన్వీనర్ కుంచే సత్యనారాయణ పరామర్శించారు. శుక్రవారం స్థానిక గోపాల్‌నగర్‌లోని ఎంఎల్ఎ నివాసానికి వెళ్లి పరామర్శించి, ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఇళ్ల వాసు, పంపన మధుబాబు, సలాది నాగబాబు, యాదల శ్రీనివాసరావు, శ్రీనివాస్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు. అలాగే ఆయన అభిమానులు, కార్యకర్తలు, వివిధ సంఘాల నాయకులు ఆయన్ని పరామర్శించారు.

ఆలయ ప్రత్యేక అధికారిగా రామకృష్ణ

ప్రజాశక్తి - యానాం

శ్రీ వెంకటేశ్వర గ్రూప్ ఆఫ్ టెంపుల్స్ ప్రత్యేక అధికారిగా యానాం మున్సిపల్ కమిషనర్‌గా విధులు నిర్వహిస్తున్న ఖండవల్లి రామకృష్ణ నియమితులయ్యారు. ఈ మేరకు శుక్రవారం హెచ్ఆర్ఐ కమిషనర్ ఆర్.శివశంకరన్ ఉత్తర్వులు జారీ చేశారు. వెంకటేశ్వర ఆలయ సముదాయంకు సంబంధించి రోజువారీ కార్యకలాపాల నిర్వహణకు తక్షణం బాధ్యతలు స్వీకరించాలని ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.

వివాహితను కాపాడిన ఉద్యోగులు

ప్రజాశక్తి -యానాం

బిడ్డతో కలిసి ఆత్మహత్యాయత్నానికి పాల్పడబోయిన వివాహితను పిడబ్ల్యుడి సిఎల్ఆర్ ఉద్యోగులు కాపాడారు. వివరాల్లోకి వెళితే..యానాంలో ఓ గ్రామానికి చెందిన 30 ఏళ్ల వివాహిత తన రెండేళ్ల బాబుతో కలిసి ఆత్మహత్య చేసుకోవాలని భావించింది. దీనిలో భాగంగా శుక్రవారం బాలయోగి వారధిపైకి వచ్చింది. గోదావరిలో దూకేందుకు ప్రయత్నించింది. అప్పటికే ఆమె కదలికలను గుర్తించిన పిడబ్ల్యుడి సిఎల్ఆర్ ఉద్యోగులు వెంటనే వివాహితను కాపాడి పోలీసులకు అప్పగించారు. తన భర్త, అత్త, మరిది ముగ్గురు కలిసి తనను మానసికంగా వేధిస్తున్నారని,భరించలేక జీవితంపై విరక్తి చెంది ఆత్మహత్యాయత్నం చేసినట్లు వివాహిత పోలీసులకు తెలిపింది.

మహారాజశ్రీ తూర్పుగోదావరి జిల్లా కాకినాడ 3వ అదనపు జిల్లా జడ్జి వారి కోర్టులో, కాకినాడ
I.A. No. 160 / 2023
O.S. No. 190 / 2017
బిట్వీన్:
కర్రి బాబు మహేష్ –పిటీషనరు/వాది
మరియు
1. అల్లాడ శారదాదేవి, వగైరా –రెస్పాండెంట్స్/ప్రతివాదులు
టు:
ప్రపోజ్డ్ పార్టీ/8వ ప్రతివాది:
కాకర్లపూడి సత్యనారాయణరాజు, (తండ్రి) లేటు శ్రీ అనంత పద్మనాభరాజు, డోర్ నెంబర్ 3–20, సాయి గణేష్ వీధి, వాకలపూడి, కాకినాడ.
పై నెంబర్ దావాలో మిమ్ములను 8వ ప్రతివాదిగా చేర్పించమని మీకు ఎన్నిసార్లు నోటీసులు పంపించిననూ తీసుకొనక కాలయాపన చేయుచున్నారు. అందుచే శ్రీ కోర్టు వారు ది. 26–07–2023 సం॥ తేదీకి వాయిదా వేసినారు. కావున మీరు వాయిదా రోజు అనగా **ది. 26–07–2023 ఉదయం గం॥ 10.30 ని॥లకు** హాజరై మీకు అభ్యంతరములు ఏమైనా ఉన్న యెడల మనవి చేసుకొనవచ్చును. లేనిచో మీ పరోక్షమందు తీర్మానించబడును.
(శ్రీ కోర్టు వారి ఉత్తరువులు ప్రకారం)
ఉప్పులూరి రామారావు
కాకినాడ అడ్వకేట్, కాకినాడ
ది.20–07–2023 సెల్:9949045514

మహారాజశ్రీ 4వ అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి కమ్ జ్యుడిషియల్ 1st క్లాస్ మేజిస్ట్రేట్ కోర్టు, రాజమహేంద్రవరం, తూ॥గో॥జిల్లా
I.A. No. 1222/2016
O.S. No. 375/2016
Between:
స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, R.A.S.M.E.C.C., & S.A.R.C., దానవాయిపేట, రాజమండ్రి, రిప్రజెంటెడ్ బై ఇట్స్ అసిస్టెంట్ మేనేజర్, S.A.R.C. Wing. ...వాది/పిటీషనర్
మరియు
బత్తిన ధర్మజ్యోతి కుమార్, S/o. తాతబ్బాయి, హిందు, వయస్సు 51 సం॥లు, R/o. D.No. 4-384/5, ఫ్లాట్ నెం. ఎస్–3, బొమ్మరిల్లు ఎన్‌క్లేవ్, Near FCI గొడౌన్స్, మెయిన్‌రోడ్డు, ధవళేశ్వరం. ...ప్రతివాది/రెస్పాండెంట్
పై నెంబరు దావా మరియు పిటీషన్‌లో ప్రతివాది/ రెస్పాండెంట్ అయిన మీకు కోర్టు ద్వారా ఎన్నిసార్లు నోటీసులు పంపినా మీరు వాటిని ఉద్దేశ్యపూర్వకంగా త్రిప్పి వేయుచున్నారు. కావున **ది. 10-08-2023 సం॥రం తేదీన పై నెంబరు గల దావా మరియు పిటీషన్ నందు ఉదయం 10.30 ని॥లకు** మీ హాజరు నిమిత్తం శ్రీ కోర్టు వారు వాయిదా వేసినారు. కావున మీరు పై తేదీన స్వయంగా గాని లేదా ప్లీడరు ద్వారా గాని పై కోర్టు వారి ఎదుట హాజరు అయ్యి సదరు పై గ్రంధంలో మీ ఆక్షేపణలను తెలుపుకొనవలెను. లేని యెడల సదరు గ్రంధంను మీ పరోక్షమున శ్రీ కోర్టు వారు తీర్మానించెదరు.
(శ్రీ కోర్టు వారి ఉత్తర్వుల ప్రకారం)
కె.వి.వి.ఎస్.నారాయణస్వామి
రాజమండ్రి **కె.ఇందిర,** అడ్వకేట్స్
13–07–2023 రాజమండ్రి